


# పందెం

శ్రీరంగం

అది రిక్వెస్ట్ బస్‌స్టాప్ అని బస్సు నడిపే వాళ్ళే మరిచిపోయేరు. అందుకే ఎన్నో విధాల ఎన్నో సైగలతో ఎవరేనా ప్రాధేయపడినా బస్సు ఆపరు. అక్కడ ఎవరైనా నిలబడ్డారంటే, ఆ స్టాప్ గురించి తెలియని వాళ్ళేనా కావాలి, లేకపోతే ఆడపిల్లలయినా కావాలి.

ఆస్టాప్‌కి వొకస్టాప్ ముందూ తర్వాతా అమితంగా జనం. బస్సు గురించి వేచి ఉంటారు. ఆ జనాన్ని చూసి ఆఫీసూ, స్కూలు వేళల్లో బస్సు ఆగదు. అంటే ఆ మూడు స్టాపులూ ప్రజలకు కొన్ని సమయాల్లో లేనట్టే.

అక్కడ అర్భకులూ, ఆడపిల్లలూ అసలే నిలబడరు. నిలబడే వాళ్ళంతా వయస్సులో ఉండి పరిగెత్తగలిగేవాళ్ళే. బస్సుని సాధారణంగా స్టాప్‌కి కొంచెం దూరంలో ఆపుతారన్ని తెలిసి బస్సువెనకాలే పరుగెత్తుతారు బస్సుని చూస్తూనే! దొంగలాగ ముందర బస్సు పరిగెడితే, వెనక ఆ దొంగను పట్టుకొనే వాళ్ళలాగా వీళ్ళూ! వొక్కోసారి బస్సు ఎక్కకుండనే ఆమూడు స్టాపులూ దాటేస్తూంటారు.

రాజారావుకి ఆఫీసు కొత్త, ఇల్లు కొత్త, సంసారం కొత్త యిలా బస్సుల వెంబడి పరిగెత్తడాలు కొత్త. మొదటిరోజుపరిగెత్తి చెప్పు తెగ్గొట్టేసుకున్నాడు. రెండోరోజు పెన్ను పారేసుకున్నాడు. మూడవరోజు కాలు జారి చిన్నచిన్న దెబ్బలు తెచ్చుకున్నాడు.

యీ అవరోధాలతో రోజూ ఆఫీసులేటే!

అతని కొలీగ్స్ 'నాయనా ప్రొబేషన్ మీద ఉన్నావు, మొదటిరోజు నించీ యీ లేట్సు ఏంటి?' అంటూ అతని క్షేమంకోరే వాళ్ళలాగ అడిగేరు.

రాజారావుకి అపాయింట్‌మెంట్ తెచ్చుకొనేందుకు చెప్పులు అరిగేయి. అది నిలుపుకొనేందుకు చెప్పులు తెగిపోతున్నాయి, వారం రోజుల్లో వొకే చెప్పు తెగినచోట తెగకుండా నాలుగు చోట్ల తెగింది. 'మొదటి జీతం అయినా ఎత్తుకోకుండా యీ చెప్పుల మీద పెట్టుబడి వొకటి' అని విసుక్కుంటున్నాడు.

రాజారావు బెడ్‌మీదినుంచి లేస్తూ కిటికీలోంచి చూస్తాడు. నిర్మానుష్యంగా బోసిగా కనపడే బస్‌స్టాప్‌లో ఖాళీగా అవసరం ఉన్నదానికంటె, యింకో రెండు నిముషాలు ఎక్కువగా ఆగే బస్సు కనపడుతుంది. అతనికి ఆత్రం ముంచుకు వస్తుంది 'అవసరమైనపుడుతప్ప మిగతా సమయాల్లో యీ బస్సులు వొకటికి పది కనపడ్తాయి. మనుషులు స్టాపుల్లో లేనపుడే నడుపుతారేంటి యీ డ్రయివర్లు?'

ఇలా బస్సులు పరిగెడుతూంటే అతను బాత్‌రూం ముందర నలా నీళ్ళ గురించి పచార్లుచేస్తూంటాడు అలా ఎదురు చూసి 'యిక యీరోజుకు నీళ్ళురావు పౌడరు స్నానమే గతి' అని ముఖానికి పౌడరు అద్దుకునే టైములో 'ఉష్' అంటూ నీళ్ళు వచ్చిన శబ్దం వినిపిస్తుంది.

'స్నానంచేసి బయలుదేరండీ' అంటూ హేమ. కొత్త పెళ్ళాం మాట మన్నించకపోతే నొచ్చుకోదూ.

వైకుంఠపాళి లాంటి ఉదయాన్ని దాటి ఆఫీసులో కాలు పెడితే అక్కడ అద్దాల తలుపుల వెనకాల, కింగ్‌సైజ్ గోల్డ్‌ఫ్లాక్ తాగుతూ పాములాంటి ఆఫీసరు కళ్ళతోనే తన్ను మింగేస్తూ, నోటితో ఆరోజు చాలా అసహ్యంగా తిట్టేడు స్టుపిడ్, ఫూల్, ఇడియట్ అన్న పదాలు వాడుతూ. అందరి ముందూ తన్ను అలా అనేటప్పటికి చిక్క చచ్చిపోయేడు. 'సారీ సార్' అని తన శరీరాన్ని కుర్చీలో చేరేసేడు. తన చుట్టూ ఉన్న వాళ్ళు తన స్థితికి జాలిపడుతూ అయ్యోపాపం అన్న ముఖాల్తో కనిపించేరు.

సాయంత్రం యింటికి వెళుతూంటే హెడ్‌క్లర్కు 'నాయనా, నీ చాపక్రింద నీళ్ళు వచ్చేరోజు దగ్గరపడింది' అంటూ గట్టిగ మందలించేడు.

'రాజారావ్ రన్నింగ్‌లో మెడల్సు కొట్టేడు! యూనివర్సిటీకే గర్వకారణం అయిన మన్ను

# ధర్మపథం

— బులుసు వెంకటరమణయ్య

## దాన, తపస్సులలో ఏది దుష్కరం ?

తపస్సు చెయ్యడం కష్టసాధ్యమైన పని. ఆ విధంగానే తాను శ్రమించి సంపాదించిన డబ్బు దానం చెయ్యడమూ కష్టసాధ్యమే! ఈ రెండు సరిసమానంగా ఉన్నట్లే కనిపిస్తాయి. చటుక్కున తారతమ్యం గోచరించదు. ఈ రెండింటిలో ఏది ఎక్కువ దుష్కరమైనది? అనే సందేహం ధర్మరాజు అంతటి వానికే కలిగింది. ఒకప్పుడు మార్కండేయుడు తన దగ్గరకు రాగా ఈ విషయాన్నే ప్రశ్నించాడు. దానికి ఆ మహాముని ఏమిటి చెప్పాడో తెలుసుకుంటే ధర్మరాజుతో పాటు మనకూ సందేహం తీరుతుంది. ఆ మహాముని చెప్పింది యిది-

తపస్సు చెయ్యడం దుష్కరమైన కార్యం. దానికి ఎన్నో ఉత్తమగుణాలుండాలి.

"క్షమయు, అహింసయు, సత్యము
సమతయు, నింద్రియ నిగ్రహంబు,
శమమును బరిత్యా
గమును తపోలక్షణములు
క్రమమున నివ్వియును నూర్ధ్వగతి
కారణముల్"

ఓర్పు, అహింస, సత్యం, సర్వసమాన భావం, ఇంద్రియాలను లొంగదీసుకోవటం, శమం, సర్వసంగ పరిత్యాగం తపస్సుకు అవసరం. వీటిలో ఏది లేకపోయినా తపస్సు భంగమవుతుంది. ఈ గుణాలు అలవరచుకొనుటకై ప్రశాంతమైన స్థలాలు వెతుక్కుంటూ మహర్షులు అడవులలో నివసించవలసి వస్తుంది. వారు ఉద్రేకాన్ని అణచుకోలేక ఎవరినైనా శపిస్తే—ఆ తపఃఫలాన్ని పోగొట్టుకుని పునఃప్రయత్నం చెయ్యవలసినదే!

దానం చెయ్యడంకూడా దుష్కరమే! ఇతరులకు ఇవ్వాలంటే సాధారణంగా ఎవ్వరికీ మనస్సు రాదు. ఇతరులు సంపాదించి పెట్టిన సొత్తును — తాను శ్రమపడి సంపాదించనందున— కొంత దానం చేస్తే చెయ్యవచ్చు. కాని శ్రమపడి స్వయంగా సంపాదించిన దానిని దానం చెయ్యడం కష్టసాధ్యం.

అయినా తపస్సుకంటే దానమే ఎక్కువ దుష్కరమైనది. తపస్సుకు ఒక్కచోటనే కూర్చోవాలి. వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. మానసిక శ్రమ ఎక్కువ. శారీరక శ్రమ స్వల్పం. దానం చెయ్యాలంటే డబ్బు సంపాదించాలి. దానికి శారీరకంగా చాలా శ్రమపడాలి. ఒక్కచోట ఉండడం సాధ్యంకాదు. స్వాతంత్ర్యం ఉండదు. ఇతరులకు లొంగడం మాత్రమేకాదు, సేవకుడుగా కూడా ఉండవలసి వస్తుంది. ఇలా శ్రమపడి సంపాదించిన ధనాన్ని ఇతరులకివ్వాలని బుద్ధిపుట్టదు. అది ప్రాణంకంటే తీపి. డబ్బుకోసం ప్రాణాలు విడిచిన వారెందరో ఉన్నారు. తపస్సు స్వాశ్రయం. అర్థం పరాశ్రయమై ఉంటుంది.

మరొక విశేషం— తపస్సుకంటే దానమే ఉత్తమమవుతుంది. తపస్సు చేసిన వాడు తానే తరిస్తాడు. ఊర్ధ్వగతి అతనికే కలుగుతుంది. ఇందులో స్వార్థం ఎక్కువ. దానం పరార్థమైనది. దానివల్ల ఇతరులు సుఖపడతారు; సంతోషిస్తారు.

ఈ మాటలు విని ధర్మరాజు ఎంతో తృప్తిపడ్డాడు. తపస్సుకంటే దానమే గొప్పదని అతడు ఆ మార్గాన్నే అనుసరించదలచాడు.

---

బస్సు పట్టుకోలేకపోవటం ఏంటి?' గతం వెన్ను తట్టింది.

మర్నాడు తెల్ల కేన్వాస్ షూస్ తెల్ల చొక్కా, తెల్ల నిక్కరుతో ఎప్పుడు పరిగెడదామా అని మునివేళ్ళ మీద బస్సు అనే సిగ్నల్ గురించి ఎదురు చూస్తున్నాడు.

బస్సు స్పీడ్ అధికం చేస్తూ స్టాప్ వైపు రాజొచ్చింది. ముప్పై మైళ్ళ స్పీడు అందుకుంటూన్న బస్సు చూస్తూనే కొంచెం ఆందోళన చెందేడు. దీంతో సమంగా పరిగెత్తగలడా తను. తన ప్రక్కనున్న లుంగీలూ, కుర్తాలూ, బెల్‌బాటమ్స్ తీరుబడిగా యిటూ అటూ దిక్కులు చూస్తూ బస్సు గురించి ఆశ వదులుకున్న వాళ్ళలా కనిపించేరు.

బస్సు స్టాప్‌ని క్రాస్ అయింది. 'రన్' అంటూ చొక్కా అరుపు అరచి పరిగెత్తడం మొదలు పెట్టేడు. తను బయలుదేరగానే తన వెనుక స్టాప్ అంతా కదలింది.

తన యముగా పరిగెత్తేస్తున్నాడు. యూనివర్శిటీ రికార్డుని యింప్రూవ్ చేసి పరిగెత్తుతున్నాడు. ఇలానే తను కాలేజీ దినాల్లో పరిగెత్తి ఉంటే ఒలింపిక్స్‌కి చాన్సు ఉండేది.

బస్సు ఎంట్రన్స్ బార్ చేతికి తగలబోతూంది. ఇంతలో ఎవరో మొదట తన వేళ్ళను తర్వాత చేతిని అందుకుని లోపలికి లాగి 'ఇంకొంచెం స్పీడు అయితేకాని సరిపోదండీ మాష్టారూ' అన్నాడు బొంగురు గొంతుకతో.

'ఇంతకంటే స్పీడా, ఇదేం స్పీడో నువ్వు పరిగెత్తితే తెలుస్తుంది' అయినా నీముఖానికేం తెలుసు 'రన్నింగ్' గురించి అనుకొని తల ఎత్తి ఆ ముఖాన్ని చూసేడు.

ఆశ్చర్యం అతనే సందేహం లేదు, స్టాపులో తన ప్రక్కన నిలబడ్డ ఆ లుంగీ వాలా, ఆ ప్రక్క తను— ఆ కుర్తావాలాయే. ఆఖరికి ఆ పంచె ఆయన కూడా ఎక్కిపోయేడు వీళ్ళందరూ జడుల్లా స్టాపులో నిలబడ్డవాళ్ళే.

మెడల్సు పొంది కాలేజీల్లో పరుగు పందెం గెలిచేడు కానీ వీళ్ళో ఆఫీసుకు టైముకి వెళ్ళేందుకు— అంత పెద్ద ఆయుధాన్ని వాడుతున్నారు.

తను వీళ్ళతో సమంగా పరిగెత్తి బస్సు అందుకోగలడా?

వీళ్ళతో సమంగా తను ఎప్పుడూ పరిగెత్తలేదు.

ఆఫీసుకి టైముకు ఎప్పుడూ పోలేదు మరి నడిచిపోవడం ఉత్తమం చాలా బాగా అనిపించింది తనకు [illegible]